అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 05 జనవరి 2026 పేజీలు : 04

మీరు రప్పా రప్పా.. మేము అభివృద్ధిలో రెప రెప

నగరంలో వైసీపీకి గట్టి షాక్

- వైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్..
- వైసీపీ అధికార ప్రతినిధి నియాజ్‌తో పాటు వందలాది మంది పార్టీలో చేరిక
- సాదరంగా ఆహ్వానించిన అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి
- పులివెందుల తరహాలో మీకు ఇక్కడ డిపాజిట్లు రావాలన్న దగ్గుపాటి
- మా విజయానికి ఇదే సంకేతమన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

ఎమ్మెల్యే దగ్గుపాటి,పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజుని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

అభివాదం తెలుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు తదితరులు

అనంతపురం జనవరి 5 ప్రభాతవార్త

వైసీపీ నాయకులకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పినా.. వారు రప్పా రప్పా అంటున్నారని.. వారిది రప్పా రప్పా అయితే మాది అభివృద్ధిలో రెప రెప అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీలో కొందరు కీలక నాయకులతో పాటు సుమారు 5వేల మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నియాజ్, వైసీపీ నాయకులు ఇస్మాయిల్ దౌల, ఆల్తాఫ్, రుద్రంపేటకు చెందిన వైసీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహులు, అక్కులప్పల ఆధ్వర్యంలో వందలాది మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా వారు నగరంలోని రాంనగర్ నుంచి క్యాన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాంనగర్ లోని క్యాన్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, కోర్టు రోడ్డు, కొవ్వూరు నగర్ మీదుగా క్యాన్ ఫంక్షన్ హాల్ వరకు ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియాజ్ తోపాటు పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వైసీపీలో ఎన్నో ఏళ్లుగా జెండాలు మేసినా తమకు గుర్తింపు దక్కలేదన్నారు. కేవలం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి అనుకూలంగా ఉన్న వారికే పదవులు ఇచ్చారన్నారు. పైగా ఐదేళ్లలో వైసీపీ మైనార్టీలకు చేసింది ఏమీ లేదని.. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చూసి తాము పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి, ముస్లింల కోసం చేస్తున్న కార్యక్రమాలు చూసి 5వేల మంది పార్టీలో చేరారన్నారు. వైసీపీ నుంచి ఇంత మంది మైనార్టీలు బయటకు వచ్చారంటే వారికి ఎంత బాధ కల్గిందన్నది అర్థమవుతోందన్నారు. మైనార్టీలు 2024ఎన్నికల ముందు నుంచే టీడీపీకి మద్దతుగా ఉన్నారని.. అందుకే

మిగతా 4లో....

ఐక్యతగా ఉందాం... దేశాన్ని విశ్వగురువు చేద్దాం..!!

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్

గోరంట్ల, జనవరి 4 ప్రభాతవార్త

హిందుస్థాన్ అంటే భారతదేశంలోని ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని పాటించాలని గడప లోపల మనకు కులం గుర్తుండాలని గడప దాటితే మనమంతా హిందువులమని హిందూ సమ్మేళన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 100 హిందూ సమ్మేళన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, సినీ నిర్మాత, హిందూ సమ్మేళన సమావేశ ఇన్‌చార్జ్ జిఎం సురేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు మారెమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవిస్వామి, కోన పీఠాధిపతి దత్త ఆనందగిరిస్వామి, ఆర్ఎస్ఎస్ విభాగ్ వివేకానందలు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నుండి హిందూ బాంధవ్యులతో కాషాయ జెండాలు చేతబూని డిజె సౌండ్‌తో దేశభక్తి గీతాలతో పట్టణ వీధుల్లో వందేమాతరం, జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగించారు. ఈ నేపథ్యంలో మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మాట్లాడుతూ కులాలు మతాలు ప్రాంతాలు వేరైనా మనమంతా హిందువులం అనే భావనతో జీవించినప్పుడే మన దేశాన్ని, ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో ప్రారంభించబడినట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ అప్పుడు 100 సంవత్సరాల ప్రయాణంలో మన విజయగాథలను గుర్తు చేసుకోవాలని ఇందులో భాగమే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ అమలు చేయడం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేయడం వంటి అనేక నిర్మాణాత్మకమైన కార్యక్రమాల వెనుక ఆర్ఎస్ఎస్ భాగస్వామ్యం ఉందని కార్యక్రమాల నిర్వాహకులు జిఎం సురేష్ పేర్కొన్నారు. హిందూ

మిగతా 4లో....

- కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ అమలు, అయోధ్యలో రామమందిరం నిర్మాణం, ఆపరేషన్ సింధూర్ సక్సెస్...అన్నింటి వెనుక ఆర్ఎస్ఎస్
- ఆ రెండు శక్తులు హిందూ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయి
- గోరంట్లలోని మాధవరాయలు టెంపుల్ ఆవరణలో...భారీ ఎత్తున హిందూ సమ్మేళన కార్యక్రమం
- పట్టణంలో భారీ ర్యాలీ...హిందూ నినాదంతో మారుమోత
- హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్
- గోరంట్లలో రెండు నెలల్లో ఛత్రపతి శివాజీ విగ్రహంతో పాటు భరతమాత విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

ఏడు నెలలుగా

డైట్ బిల్లులు లేవ్...!

- మరో నాలుగు నెలల్లో ముగియనున్న విద్యా సంవత్సరం
- హాస్టల్స్ నిర్వహణకు అప్పులు చేస్తున్న వైనం
- ఆర్బిఐలో బిల్లులు పెండింగ్ ఉన్నాయని చెబుతున్న బిసీ వెల్ఫేర్ అధికారులు
- నేటికి రాకపోవడంతో లబోదిబో మంటున్న బిసీ హాస్టల్స్ వార్డెన్లు
- ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ కు కూడా రెండు, మూడు నెలలుగా పెండింగ్ తెలిసినా పట్టించుకోని ఆయా వెల్ఫేర్ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

నిధులు పుష్కలంగా ఉన్నాయి. కానీ ఏడు నెలలుగా బిల్లులు లేవ్. మరో నాలుగు నెలల్లో విద్యా సంవత్సరం ముగియనుంది. అయితే సక్రమంగా బిల్లులు రాకపోవడంతో హాస్టల్స్ నిర్వహణ కోసం వార్డెన్లు అప్పులు చేస్తున్నారు. మరికొందరైతే జీతం డబ్బులను ఖర్చు చేస్తున్నారు. అధికారులు మాత్రం బిల్లులు తమ పరిధిలో

మిగతా 3లో....

మహిళ సాధికారతకు దేశంలోనే అధిక ప్రాధాన్యతనిచ్చిన నాయకుడు చంద్రబాబు

- రాయదుర్గంలో ఎస్‌హెచ్‌జిలకు రూ.1.52కోట్ల చెక్ అందచేసిన ఎమ్మెల్యే కాలవ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళా సాధికారికతకు కట్టుబడ్డ ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోనీ లక్ష్మీ బజార్లో వెలుగు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "మా డబ్బులు మా లెక్కలు" ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు రూ..1.52కోట్ల మెగా చెక్ పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు సొంత అభిప్రాయాలు, తెలివితేటలు, అవకాశాలు ఉంటాయని వారు అద్భుతాలను చేయగలరని గుర్తించి వారికి చంద్రబాబే అవకాశాలు కల్పించారన్నారు. మహిళమణులను స్వయం సమృద్ధి దిశగా నడిపించాలన్న ఉద్దేశంతోనే మహిళా స్వయం సహాయక (డ్వాక్రా) సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. తర్వాతనే మహిళలలో ఆర్థిక విప్లవమానికి నాంది పలికినట్టు అయిందన్నారు. రాయదుర్గం

మిగతా 3లో....

జగన్ ది వినాశనం.. సీఎం చంద్రబాబుది విజన్

- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించారు - ప్రజలపై రూ.4,498 కోట్లు భారం పడకుండా చేశారన్న ఎమ్మెల్యే సునీత

రామగిరి, జనవరి 4 ప్రభాతవార్త

జగన్ రెడ్డిది విధ్వంసకర పాలన అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుది విజనరీ పాలన అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు విద్యుత్ వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలే నిదర్శనమన్నారు. తాజాగా ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జిల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ప్రభుత్వం మాది అన్నారు. 2019లో జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకరం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అలా చేయకపోగా.. విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపారన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్ణయాలతో విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇలాంటి మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు స్పష్టమైన హామీ ఇచ్చారని.. తాము విద్యుత్ ఛార్జీలు పెంచమని..అలాగే తగ్గిస్తామని కూడా చెప్పారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థకు మళ్లీ జీవం పోశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. తాజాగా 20-19-2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా.. ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ఇదే తొలిసారి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ ను కొనుగోలు చేయడమే కాకుండా.. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. సోలార్ పవర్ ను ప్రొత్సాహించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ల పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తోందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

బొమ్మనహాళ్ ఎంపిపి ఎన్నిక సజావుగా జరిగేలా చూడండి

- ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీని కలిసిన వైసిపి నేతలు

ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీతో చర్చిస్తున్న వైసిపి ముఖ్య నేతలు

అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని బొమ్మనహాళ్ మండల ఎంపిపి ఉప ఎన్నిక సజావుగా జరిగేలా చూడాలని వైసిపి ఎంపిటిసిలకు రక్షణ కల్పించాలని ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావును జిల్లా వైసిపి ముఖ్య నేతలు కలిశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, సమన్వయ కర్తలు మెట్టు గోవిందరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, తలారిరంగయ్య, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌లతోపాటు పలువురు నేతలు ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో ఎస్పీ సూచనల మేరకు ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావును కలిసి బొమ్మనహాళ్ ఎంపిపి ఉప ఎన్నిక విషయంలో అధికార పార్టీ నేతల చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపులను వివరించారు. వైసిపి ఎంపిటిసిలకు రక్షణ కల్పించి సజావుగా ఎంపిపి ఎన్నిక జరిగేలా చూడాలని వారు విన్నవించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. బొమ్మనహాళ్ మండలంలో 16 మంది ఎంపిటిసిలు ఉండగా 15 మంది వైసిపికి చెందిన వారు ఒక ఇండిపెండెంట్ ఎంపిటిసి స్వతంత్ర్య ఎంపిటిసి ఉన్నారన్నారు. అయితే సోమవారం ఎంపిపి ఉప ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కూటమి నేతలు దౌర్జన్యంగా వ్యవహరిస్తూ వైసిపి ఎంపిటిసిలను ప్రలోభాలకు గురి చేయడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. పూర్తి స్థాయిలో వైసిపికి బలం ఉన్న అడ్డదారిలో ఎంపిపి పదవిని పొందేందుకు టిడిపి ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు అన్నారు. ఎంపిపి ఎన్నికకు సంబంధించి బిఫాంతోపాటు ఇవ్వడంతోపాటు ఎంపిటిసిలకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరేందుకు ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లిన వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డిపై టిడిపి గూండాలు భౌతిక దాడి చేయడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించడం టిడిపి దౌర్జన్యాలకు నిదర్శనం అన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఎంపిటిసిలు పూర్తిగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేనందున బొమ్మనహాళ్ ఎంపిడిఓ కార్యాలయంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడమే కాకుండా ఎంపిటిసిలకు భద్రత కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగేలా చూడాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో రక్త నిలువ కేంద్రం ప్రారంభించరా..?!

- పరికరాలన్నీ వచ్చి మూడేళ్ళు కావస్తున్నా పట్టించుకునే నాథుడే కరువు
- రెగ్యులర్ డాక్టర్, ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బందిని కేటాయించని దుస్థితి

ఉరవకొండ, జనవరి 4 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అత్యాధునిక వసతులతో ఏర్పాటైన రక్త నిలువ కేంద్రం ప్రారంభానికి నోచుకోవడంలేదు. దాదాపు 3 సంవత్సరాల క్రితం ఇక్కడికి లక్షలాది రూపాయలు విలువచేసే పరికరాలు సరఫరాగా ఆసుప త్రి సెకెండ్ ఫ్లోర్‌లో ప్రత్యేక గదిని కేటాయించి వాటిని భద్రపరిచారు. అయితే ఇప్పటి వరకు రక్త నిలువ కేంద్రాన్ని ప్రారంభించడానికి మాత్రం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది, రక్త నిలువ కేంద్రానికి ప్రత్యేకంగా డాక్టర్, టెక్నిషియన్, ల్యాబ్ టెక్నిషియన్‌ను నియమించాల్సి ఉండగా ఎలాంటి నియామకాలు చేపట్టకుండా జిల్లా అధికారులు గతంలో ఇక్కడ ఆసుపత్రికి చెందిన నియోనేటల్ బార్న్ యూనిట్ ఇంచార్జ్ వైద్యుడిగా ఉన్న డాక్టర్ మహేష్‌కు రక్త నిలువ కేంద్రం నిర్వహణపై శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. కొత్తగా టెక్నిషియన్‌ను సైతం నియమించకుండా స్థానిక టెక్నీషియనే ఆ బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు. ఈక్రమంలో రక్త నిలువ కేంద్రం ఇంచార్జ్ వైద్యుడినే కణేకల్లు ఆసుపత్రికి డెప్యూటేషన్‌పై పంపడం ఆ తరువాత ఆయన రెగ్యూలర్ పోస్టు రావడంతో మరొక ఆసుపత్రికి వెళ్లిపోవడం జరిగిపోయింది. దీంతో అసలు ఇక్కడ రక్త నిలువ కేంద్రం ఇప్పట్లో ప్రారంభిస్తారా లేక వదిలేస్తారా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు ఆసుపత్రిలో రక్త నిలువ కేంద్రం లేనికారణంగా అత్యవసర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాద బాధితులు, గర్భవతులు, ఇతరత్రా రోగులకు రక్తం ఎక్కించాల్సి వస్తే తప్పనిసరి

మిగతా 3లో....

సీహెచ్‌సీలోని రక్త నిలువ కేంద్రం గదికి తాళంవేసివున్న దృశ్యం

ఆసక్తికరంగా బొమ్మనహాల్ ఎంపీపీ ఉప ఎన్నికలు

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యుడు కాలువ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం ఎంపీపీ స్థానానికి సోమవారం జరిగే ఉప ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు వైసిపి వారు ఉన్నప్పటికీ నయన బయానా పద్ధతులతో టిడిపి అభ్యర్థి ముల్లంగి నాగమణి గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి అని పరిశీలకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఏదో చేయబోతున్నారని టాక్ వినిపిస్తోంది.వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టి గోవింద్ రెడ్డి పైనే ఇటీవల బి ఫారాలు ఇచ్చేందుకు బొమ్మనహాల్ వెళ్ళినప్పుడు టిడిపి వర్గీయులు దాడి చేయడంతో అక్కడ భయానక పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఎన్నికలు ఏకపక్షంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఎంపీపీ స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున బొమ్మనహాల్ ఎంపీటీసీ సభ్యురాలు కల్పన, టిడిపి తరఫున ఉప్పరపు ఎంపీటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి బరిలో దిగుతున్నారు.. మొన్నటివరకు వైసీపీ తరఫున ఎంపీపీగా ఉన్న పద్మ తన పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు ఏర్పడ్డాయి. ఎంపీపీ పదవికి ఏడాది కూడా గడువు లేకపోయినప్పటికీ స్థానిక తెలుగుదేశం నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని

ఎన్నికల్లో గెలవాలని వ్యూహాలు రచిస్తున్నారు. బొమ్మనహాల్ మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 15 మంది వైసీపీ వారు, ఒక ఇండిపెండెంటు మొదట్లో గెలిచారు. శాసన సభ ఎన్నికలకు ముందు 5 మంది ఎంపీటీసీ లు టీడీపీ లో చేరిపోయారు. ఇప్పుడు వైసీపీ లో 11 మంది,టిడిపి లో 5 మంది ఎంపీటీసీ లు ఉన్నారు. ప్రస్తుతం ఎంపీపీ స్థానికి జరిగే ఎన్నికల్లో టీడీపీ బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని గత కొద్ది వారాలుగా స్థానిక వైసీపీ

క్యాంపు నుంచి నేడు రానున్న వైసీపీ ఎంపీటీసీలు ఎంపీపీ స్థానాన్ని టిడిపి వర్గీయులు చేజెక్కించుకోనున్నారా? అందరి కళ్ళు కాల్వ పైనే...

నాయకులు తన అభ్యర్థులతో క్యాంపు రాజకీయాలకు దిగింది. వైసీపీ ఎంపీటీసీ లు క్యాంపు నుంచి సోమవారం నేరుగా ఎన్నికలు జరిగే ప్రాంతానికి రానున్నారు. వైసిపి ఎంపీటీసీలు ఓట్లు వేసే సమయంలో ఎలా అనుసరిస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా బొమ్మనహాలకు వెళ్ళినప్పుడు టిడిపి వర్గీయులు దాడి చేసిన విషయంపై ఆదివారం వైసీపీ జిల్లా నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి,తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, వై.విశ్వేశ్వర్ రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి తదితరులు ప్రత్యేకంగా పోలీస్ ఉన్నతాధికారులను కలిసి పరిస్థితి వివరించారు. బొమ్మనహాల్ ఎంపీపీ స్థానానికి జరిగే ఉప ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎంపీటీసీలను కూడా బెదిరిస్తున్నారు అని, ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి, కదిరి నియోజకవర్గంలో ఎంపీపీ ఎన్నికలలోనూ, కళ్యాణదుర్గం మునిసిపాలిటీల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు అని విమర్శించారు.కేవలం నాలుగైదు నెలల కాలపరిమితి ఉన్న స్థానాలపై అధికార పార్టీ ఎందుకింత దిగజారుతోంది? అని వారు ప్రశ్నించారు.

ఎన్జీవోల కోశాధికారిగా రెండవసారి ఎంపికైన ప్రవీణ్ కుమార్

అనంతపురం జనవరి 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీ వోల కోశాధికారిగా ప్రవీణ్ కుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యాడు. జిల్లా శాఖ తరఫున ఆదివారం జరిగిన నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ ఆధ్వర్యంలో ఈ నామినేషన్ ప్రక్రియ కొనసాగింది ఇందులో భాగంగా ప్రస్తుతం నగరపాలక సంస్థలో అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ (ఏ.స్ ఓ)గా ఎ. ప్రవీణ్ కుమార్ పనిచేస్తున్నాడు.

ప్రవీణ్ కుమార్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అన్ని శాఖల ఉద్యోగులు,మహిళా ఉద్యోగుల సమస్యల మీద ఎల్లవేళలా పోరాడతానని, తన ఎంపికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు.

02ATP27_02ATP27.qxd 04-01-2026 PM 10:20 Page 1

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయ అతిథి మర్యాదలతో దేవాలయంలోకి స్వాగతం పలికారు. దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, అంతరిక్ష స్తంభం, నాట్యమంటపంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాల చరిత్రను ఆలయ గైడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మర్యాదలతో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, ఆర్ఐ ప్రమీల, దేవాదాయ సిబ్బంది మల్లికార్జున, రెవిన్యూ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు మండల బలిజ సంఘం నూతన అధ్యక్షునిగా కుమార్‌బాబు

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త

బలిజ సంఘం నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

చిలుమత్తూరు మండలం రాయలసీమ బలిజ సంఘం నూతన అధ్యక్షునిగా పాతచామలపల్లికి చెందిన కుమార్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం చిలమత్తూరులోని చౌడేశ్వరిదేవి కళ్యాణ మండపంలో బలిజ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం మాజీ నాయకులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా టి.కుమార్‌బాబు, ఉపాధ్యక్షునిగా నరసింహయ్య, ట్రెజరర్‌గా రమేష్, ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా సోమశేఖర్‌లను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ బలిజలు ఐక్యతతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా విద్యా విధానాల్లో కులం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయ్యే విధంగా చూస్తామన్నారు. అన్ని కులాలను గౌరవించుకుని మన కులాన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లడంలో కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలోనూ గ్రామ సభ నిర్వహించాలి

బ్రహ్మసముద్రం జనవరి 4 ప్రభాతవార్త

ఎంపీడీవో రంగనాయకులు

మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారి తెలియజేయడ మేమనగా ప్రతి గ్రామ పంచాయతీ నందు గ్రామసభ ఏర్పాటుచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేయడం జరిగింది ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసిన యడల జిల్లా అధికారుల దృష్టికి తెలియజేయడం జరుగుతుంది కావున ప్రతిఉద్యోగి స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వం అభివృద్ధి పరంగా పాలకవర్గం తో స్థానిక ప్రజలకు తెలియజేయ వలెనని పత్రికా ముఖంగా ఎంపీడీవో రంగనాయకులు తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధిపై నిర్వహించు గ్రామసభను ప్రతి ఒక్క అధికారులు పంచాయతీలయందు ప్రజలు కార్యకర్తల మధ్య నిర్వహించాలని తెలియజేశారు.

గ్రీవెన్స్‌డేకు ప్రతీ శాఖ అధికారులు హాజరు కావాలి..

తీరు మారకపోతే చర్యలు తప్పవు.తహసీల్దార్ ఈశ్వరమ్మ

శెట్టూరు, డిసెంబర్ 04 ప్రభాతవార్త

తహసీల్దార్ ఈశ్వరమ్మ

ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రానికి వివిధ సమస్యల నిమిత్తం అధికారులను కలవటానికి అర్జీదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన గ్రీవెన్స్‌డే ను నిర్వహిస్తున్నారు. అయితే పలుశాఖల అధికారులు తూతూమంత్రగా చుట్టం చూపుగావచ్చి కని కనిపించకుండా వెళ్లిపోతున్నారు. ఇంకా కొన్ని శాఖల అధికారులు దుమ్మా కొట్టడమే మావని అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇలాగైతే...సమస్యలపై వచ్చే ప్రజలకు పరిష్కారం ఎలా సాధ్యమౌతుందని తహసీల్దార్ ఈశ్వరమ్మ మండిపడ్డారు. అధికారుల తీరు మారకపోతే చర్యలు తప్పవని మండల అధికారులను హెచ్చరించారు.ఈ విషయం పై పలుమార్లు హెచ్చరించిన కొన్ని శాఖల అధికారులలో ఎటువంటి మార్పు రాలేదన్నారు.అంతే కాకుండా వారి ఇష్టం వచ్చినట్లు హాజరు పట్టిక లో తాము హాజరయ్యము అన్నట్లు సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారని తహసీల్దార్ మండిపడ్డారు.ప్రజలు సమస్యలతో అల్లాడిపోతూఉంటే మండల స్థాయి అధికారులు మాత్రం చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బెగార్లపల్లి నాగరాజుకు పదవీ విరమణ సందర్భంగా ఘనసత్కారం

మడకశిర టౌన్ జనవరి 4 ప్రభాతవార్త

మడకశిర పట్టణం బేగార్లపల్లి గ్రామ వాస్తవ్యులైన నాగరాజు గత 30 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల యందు తెలుగు అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ చెందిన సందర్భంగా మడకశిర నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగుల సంఘం తరఫున వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఆదివారం మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా వేల మంది విద్యార్థులకు విద్యను బోధించి వారి ఉన్నతికి తోడ్పడిన నాగరాజు శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందదాయకంగా సాగాలని సమాజ సేవకు మరింత పాటు పడాల్సిందిగా కోరుతూ వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

ఉపాధ్యాయులు నాగరాజుకు ఘనంగా సన్మానిస్తున్న వాల్మీకి కులస్తులు

కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాల్లో మరింతగా ముందుకు వెళ్లాలి

శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జనవరి 4 ప్రభాతవార్త

సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

కమ్యూనిస్టుల ప్రజా ఉద్యమంలో మరింత ముందుకు వెళ్లాలని రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు ఆదివారం సిపిఐ శత వసంతాల వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడారు కమ్యూనిస్టు అగ్ర నాయకులు తమ ఆస్తిని సైతం పేద ప్రజలకు పంచి గొప్ప సంఘసంస్కర్తలు అన్నారు తాను తొలిసారిగా రాజకీయాల్లోకి వచ్చిన మొట్టమొదటిసారిగా ఎంపిగా గెలుపొందినప్పుడు సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ తనను పిలిచి ఢిల్లీలో భోజనం పెట్టారని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడు కూడా వారి సమస్యల కంటే ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకురావడంలో ముందు ఉంటారని పేర్కొన్నారు అంత ముందు ర్యాలీ ఆర్ అండ్ బి అది గృహం నుండి వినాయక సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప. మహిళా సమైక్య అనంతపురం జిల్లా కార్యదర్శి పద్మావతి సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఉరవకొండ తాలూక సహాయక కార్యదర్శి సుల్తాన్ సహాయక కార్యదర్శి గౌస్ పీర ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోట్రెష్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు రైతు సంఘం జిల్లా ఉపా అధ్యక్షులు శర్మన్ రైతు సంఘ తాలూక కార్యదర్శి తీపేస్వామి సిపిఐ మహిళా సమాఖ్య నాయకులు బషీర్ ఉమేష్ కుమార్ నాగయ్యా తేజ దినకర్ వెంకీ తిమ్మప్ప పద్మ లాలీతిమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులకు మైనారిటీ సభ్యుడు సన్మానం

డి.హిరెహాళ్ జనవరి 4 ప్రభాతవార్త

బిజెపి నాయకులను సన్మానిస్తున్న మైనారిటీ సభ్యుడు ఖాసింపీర

బిజెపి రాష్ట్ర ఉపాధ్యాయులు కాపు రామచంద్రారెడ్డి బళ్ళారి బిజెపి నాయకులు బోయ శ్రీరాములు తదితరులను మైనారిటీ యువకుడు ఖాసింపీర సన్మానించారు. ఆదివారం డి.హిరెహాళ్ మండల కేంద్రముకు చెందిన మైనార్టీ సభ్యుడు కాపు అభిమాని బళ్లారి పట్టణంకు చేరుకుని తన అభిమానాన్ని చాటుకుంటూ అభిమానంతో సన్మానంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు, ఆయా పార్టీల రాజకీయ నాయకులు ప్రశాంతమైన జీవనం సాగించాలని కోరుకుంటూ ఈ సన్మాన కార్యక్రమం కు శ్రీకారం చుట్టినట్లు ఆ మైనార్టీ ఒకడు తెలిపారు. కర్ణాటక బళ్లారి, చిత్రదుర్గ జిల్లాల సరిహద్దులో ఉన్న డి. హిరెహాళ్ మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాలు ప్రశాంతంగా రాజకీయ, కుల, మతాల కతీతంగా జీవనంసాగించాలన్న సదుద్దేశంతో ఇరురాష్ట్రాల బిజెపినాయకులకు సన్మానం చేయడం జరిగిందని మైనార్టీ సభ్యుడు తెలిపారు. బళ్ళారి జిల్లా సమస్యలను ఆంధ్ర ప్రాంతంకు ముడి పెట్టరాదు అన్న ఉద్దేశంతో నాయకులకు విన్నవించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. డి.హిరెహాళ్ మండలం సరిహద్దులో ఉన్నందున మండల ప్రజలు అందరిని ప్రేమ, అభిమానంతో స్వాగత్తిస్తారని ఇది ఇరు ప్రాంతాల రాష్ట్రాలకు ప్రశాంతతను కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బిజెపి నాయకులతో పాటు ఆంధ్రప్రదేశ్ మండల కూటమి నాయకులు మైనార్టీ సభ్యులను అభినందించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

గ్రామ ప్రజలకు శాంతిభద్రతలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

డి.హిరెహాళ్ జనవరి 4 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాయదుర్గం నియోజకవర్గం రూరల్ సీఐ వెంకటరమణ హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం డి.హిరెహాళ్ మండలం మురడి పంచాయతీలోని తమ్మేపల్లి గ్రామంలో దేవమ్మ జాతర నిర్వహిస్తున్న సందర్భంగా మండల ఎస్.ఐ.గురు ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ గంగాధర తో కలిసి ఆయన శాంతిభద్రతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవమ్మ జాతర సందర్భంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అవాంఛనీయ సంఘటనలకు ప్రోత్సహిస్తే ఎలాంటి వారైన ఉపేక్షించేది లేదని ప్రశాంతమైన వాతావరణం లో గ్రామ దేవత అమ్మవారి జాతర జరుపుకోవాలని సీఐ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల క్రిమినల్ చట్టాలు, మహిళలకు సంబంధించిన ఫోక్సు చట్టాలు, రోడ్డు భద్రత వివరాలు, బాలివివాహాల నేరంపై ప్రజలకు వారు వివరించారు. అంతరం సి.ఐ. మాట్లాడుతు గ్రామ దేవత దేవమ్మ జాతరలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారని ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరికలు జారీ చేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

పుట్టపర్తి టౌన్, జనవరి 4, ప్రభాతవార్త

మృతి చెందిన మాదినేని మహేష్ (ఫైల్ ఫోటో)

కొత్తచెరువు సమీపంలోనే పుట్టపర్తి రోడ్డులో ఉన్న హంద్రీనీవా కాలువలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తచెరువు మండల పరిధిలోని తిప్పాబట్టపల్లి గ్రామానికి చెందిన మాదినేని వెంకటరాముడు కుమారుడు మాదినేని మహేష్ (31), ను గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి చంపివేసి మృతదేహానికి రాయి కట్టి హంద్రీనీవా కాలువలేకి పడి వేశారు. ఆదివారం ఉదయం పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని బయటకు తీసి పరిశీలించారు. వారం రోజుల క్రిందటం ఇదే మండలంలోని మరుకుంటపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని ఈయన చంపుతానని బెదిరించినాడు దీనితో ఆయన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మహేష్ పై కేసు నమోదు చేశారు. డిసెంబర్ 30వ తేదీ ఇంటి నుండి బయటకు వచ్చి ఇలా శవమై కనిపించాడు.అయితే ఇతన్ని గుర్తు తెలియని వ్యక్తులు చంపారా. ఇతనిపై కక్ష పెంచుకొని మరి ఎవరైనా ఈ పనికి పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ మారుతి శంకర్ తెలిపారు.

రైలు ఢీ కొని యువకుడు మృతి

హిందూపురం జనవరి 4 ప్రభాతవార్త

మృతి చెందిన కిషోర్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద కిషోర్ రెడ్డి(30) అనే యువకుడు ప్రమాదవశాత్తు రైలు ఢీకొని దుర్మరణం చెందాడు. టిడిపికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ లింగారెడ్డి ఏకైక కుమారుడు కిషోర్ రెడ్డి కంటి చూపు సమస్యతో బాధ పడేవాడు. శనివారం సాయంత్రం తనకు తెలిసిన వారు ట్రైన్ లో వస్తున్నారని ఇంట్లో చెప్పి రైల్వే స్టేషన్ వెళ్లాడు. రాత్రి ఇంటికి రాకపోగా ఉదయం కుటుంబ సభ్యులు కిషోర్ కు ఫోన్ చేయగా సమాధానం రాలేదు. ఆ తర్వాత కొద్దిసేపటికే మృతి చెందిన విషయం తెలిసింది. ఉదయం ఏడు గంటల సమయంలో రైల్వే ట్రాక్ సమీపంలో నడుచుకుంటూ వస్తుండగా కళ్ళు సరిగా కనపడనందున రైలును గుర్తించలేదని తెలిసింది. తలకు కొద్దిగా రైలింజన్ ఢీకొనడంతో తీవ్ర గాయమై పక్కన పడి వెంటనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, ఇతర టిడిపి నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

టీడీపి కార్యకర్త తండ్రి మృతికి.. నివాళి

మృతుని కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం చేసిన టీడీపి నేత రామ్మోహన్ చౌదరి

కంబదూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

భౌతిక దేహానికి నివాళులర్పిస్తున్న రామ్మోహన్ చౌదరి ,తదితరులు

కంబదూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన టిడిపీ కార్యకర్త అయిన పెయింటర్ రవి తండ్రి రామన్న ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్త కుటుంబానికి తన ప్రగాఢ సంతకం వ్యక్తం చేసి ,రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో టిడిపీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ షఫీ, నారాయణస్వామి, యుగంధర్,డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల టిడిపీ మైనార్టీ సెల్ మహబూబ్ , రాళ్లపల్లి రామకృష్ణ, హరికృష్ణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా

ధర్మవరంటౌన్ జనవరి 4 ప్రభాతవార్త

బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని చెదరగొడుతున్న టూ టౌన్ సీఐ రెడ్డప్ప, సిబ్బంది

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని సీఐ రెడ్డప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ధర్మవరం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో పరిశీలించారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరక్కోకుండా డ్రోన్ కెమెరాలతో పరిశీలించి బహిరంగంగా మద్యం సేవించడం, పేకాట ఆడటం తదితర కార్యకలాపాలపైన నిఘ ఉంచి వాటిని అరికడుతున్నామని తెలిపారు.

జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరిచిన ఎంజెపి పాఠశాల విద్యార్థినిలు

గుడిబండ జనవరి 4 ప్రభాతవార్త

పథకాలతో ఎంజెపి పాఠశాల విద్యార్థినిలు

గుడిబండ మహాత్మ జ్యోతి రావు పూలే పాఠశాల విద్యార్థినులు హిందూపురంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ క్రీడల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో జరిగిన 6 వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో గుడిబండ మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థునీయులు 14 బంగారు పథకాలు, 8 వెండి పథకాలు, 14 కాంస్య పతకాలు సాధించారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి,ఎస్ఎంసి ఛైర్మెన్ జగదీష్ విద్యార్థినీయులను అభినందించారు.

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన డిఎస్‌ఓ

గుత్తి, జనవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ చౌకధాన్యపు డిపోల్లో రేషన్ కార్డుదారులకు ఖచ్చితమైన తూకంతో నిత్యావసరసరుకులు పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని బిసి కాలనీలో ఉన్న 57వ రేషన్ షాపును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు సరఫరా చేసే బియ్యం తూకాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీలర్లు నిర్ణీత వేళలను పాటించాలన్నారు. ఇప్పటిదాకా పంపిణీ చేయని నూతన రేషన్ కార్డులను సంబంధిత సచివాలయాల్లో అందజేయాలని ఆయన సూచించారు. తదుపరి ఆయన వినియోగదారులతో రేషన్ సరఫరా విషయంపై అడిగి తెలుసుకున్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని అమలు చేయాలి

వాల్మీకి సోదరులతో కోఆర్డినేటర్ మంజు

అగళి, జనవరి 4 ప్రభాతవార్త

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని అమలు చేయాలి సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం మహార్షి వాల్మీకి బోయ సంఘం అంతరాష్ట్ర కో ఆర్డినేటర్ మంజు కోరారు. అగళి మండలం ఇరిగేపల్లి గ్రామం వాల్మీకి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంమై 2017 సంవత్సరంలో చంద్రబాబునాయుడు వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని అస్సెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన తీర్మాణంను వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. మడకశిర నియోజకవర్గం అగళి మండలం ఇరిగేపల్లి వాల్మీకులు ఈ ఉద్యమ కార్యక్రమంలో మారుతి నాగరాజ్, వీరేష్, మంజునాథ్, రంగనాథ్, హనుమంతు, మంజునాథ్, రమేష్, నాగేంద్ర, జయన్న, మంజునాథ్, లక్ష్మణ, సీనప్ప, రంగప్ప ఏఎల్ వెంకటేష్, ఇతర వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క వాల్మీకి సోదర సోదరులందరికీ ఉద్యమాభి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎత్తిపోతుల పనులను ఆపి సీమకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు

- చంద్రబాబు చర్యల ఫలితంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడారిగా మారుతుంది
- చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరంటౌన్ జనవరి 4 ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

తన శిష్యుడైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో స్వంత లాభం కోసం రహస్య ఒప్పందం చేసుకొని రాయలసీమ ఎత్తిపోతుల పనులను ఆపి వేసి సీఎం చంద్రబాబు నాయుడు సీమకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... 4 పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పాలనాకాలం మొత్తం సీమకు అన్యాయమే చేశారన్నారు. సీమ ప్రజలకు ఎంతో లబ్దిని చేకూర్చే రాయలసీమ లిఫ్ట్ ఎత్తిపోతల పనులను ఆపడం చంద్రబాబు దుర్మార్గపు చర్య అన్నారు. పనులు ఆపిన విషయాన్ని స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదిక చెప్పడాన్ని చూస్తే చంద్రబాబు సీమ ప్రజలకు చేసిన అన్యాయం తేటతెల్లమవుతుందన్నారు. ప్రభుత్వం తూతూ మంత్రంగా ప్రకటన విడుదలచేసి ఎత్తిపోతల పథకం పనులు ఆపలేదని చెప్పడం కాదు స్వయంగా సీఎం అక్కడికి వెళ్లి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాయసీమకు వేలాది ఎకరాలకుపైగా సస్యశ్యామలం చేసే రాయలసీమ ఎత్తిపోతలపథకంద్వారా రైతులకు ఎంతో మంచి జరిగేదన్నారు. త్రాగునీరు, సాగునీటితో పాటు, భూగర్భజలాలు కూడా పెంపొందేవన్నారు. గతంలో కూడా చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆల్మట్టి డ్యాం ఎత్తుపెంచి రాయలసీమకు అన్యాయం జరిగినప్పటికి ఇదే బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయకుండా మౌనంగా ఉన్నారన్నారు. గతంలో సీఎంవైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీశైలం ప్రాజెక్ట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నీటిని వాడుకుంటూ అన్యాయ చేయాలని చూస్తే పోలీసులను పంపి మరీ రాష్ట్రానికి రావాల్సిన వాటాను దక్కించుకున్న ఏకైక నాయకుడు వైఎస్ఆగన్మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి మొత్తాన్ని అమరావతికి పరిమితం చేసి అక్కడ రైతులకు కూడా మంచి చేయకుండా లక్ష ఎకరాల్లో కట్టబెడుతున్నారన్నారు.

పక్కాగా "రెవెన్యూ క్లినిక్స్" నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), జనవరి 04, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

జిల్లాలోని అన్ని రెవిన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలో నిర్వహించనున్న "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, మడకశిర, ధర్మవరం, పెనుగొండ డివిజన్ కేంద్రాలలో ఆయా ఆర్డీఓల ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా మండలాల తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది అందరూ సంబంధిత రికార్డులతో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

అసత్య ప్రచారాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీన పరచలేరు

పార్టీలో గ్రూపులేవి లేవు అందరూ కలిసికట్టుగానే ఉన్నాం

మచ్చలేని నాయకుడు తలారి రంగయ్య సౌరభ్యం మాకు శిరోధారం

కళ్యాణదుర్గం జనవరి 4 ప్రభాతవార్త:

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలారి రంగయ్య

ప్రపంచ తెలుగు మహా సభలో అనంత గాయకులకు అరుదైన పురస్కారం

శ్రీకృష్ణదేవరాయ అంతర్ కళాశాలల ఛాం పియన్ ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

3వ తెలుగు ప్రపంచ మహా సభలను శ్రీ సత్యసాయి విహార్ ప్రాంగణం గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, ముమ్మారు సిన్నోసి ప్రపంచ విజేత డా.గజల్ శ్రీనివాస్ సార ధ్యంలో నిర్వహిస్తున్న సంగ తి తెలిసిందే. అయితే మన అనం తపురం జిల్లా నుంచి నలుగురు గాయకులను ఎంపిక చేసి వారిని సభలకు ఆహ్వానించి, ఒక్కొక్కరితో రెండు పాటలను పాడించి ఆ తర్వాత గజల్ శ్రీనివాస్, బృందం కలిసి సుగుమంచి సురేష్బ ాబు, అధ్యక్షులు, పద్మశ్రీ సంఘటసాల సంగీత కళాభారతి అనం తపురం, సర్దార్బాయి, ఉపాధ్యక్షులు, పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభా రతి, అనంతపురం, బాల శ్రీనివాసులు, మహిధర్రావు, మహతి పాఠశాల ప్రతిని ధులను శాలువాతో సత్కరించి ఒక మెడల్‌ను బహుకరించి, ప్రశంసా పత్రం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గజల్ గీశ్రీనివాస్, అనంత కళా బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

బండారు లీలావతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డేగల

బండారు లీలావతికి జ్ఞాపికను అందజేస్తున్న టిడిపి నేతలు

శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతికి ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు దండు విజయ్ కుమార్, కోయగూర పెద్దన్న, తరిమెల చిరంజీవి, దాల్ వీరనారాయణ, డేగల మల్లికార్జున, శంకర్‌లు మరార్యద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరి ంచి మెమెంటోను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విందుకు హాజరైన మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ తరిమెల కోనారెడ్డి

విందు కార్యక్రమంలో తరిమెల కోనారెడ్డి

శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం గ్రామంలో ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద గార్లదిన్నె మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ఏఆర్ నరసింహులు ఏర్పాటు చేసిన విఇందు కార్యక్ర మానికి మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ తరిమెల కోనారెడ్డి, వైఎస్ఆర్‌సిపి యూత్ నాయకు డు రిత్విక్, వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, త్రిలోక్‌నాథ్‌రెడ్డి, మునీంధ్ర, సత్య తదితరులు హాజరయ్యారు.

కొర్రకోడు గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం

కూడేరు, జనవరి 4 ప్రభాతవార్త

కొర్రకోడు గ్రామంలోని రాములగుడి వీధిలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని వక్తలు వ్యాఖ్యానించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవచన కర్త పుట్టపర్తి మీనాక్షి వృందా మాతాజీ, కీర్తన ఆలాపన, స్వప్న మాతాజీ, టీటీడీ అధికారి అనంతపురం బాబు హాజరై ప్రసంగించారు. వేగంగా మార్పు చెందుతున్న సమాజంలో జీవిత విలువలను కలిసికట్టుగా కాపాడుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ గవిమఠం పిఠాధిపతి శ్రీకరిబసవ రాజేంద్ర స్వామి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో తల్లికిగల ప్రముఖ స్థానాన్ని, కుటుంబ బాధ్యతల్లో మాతృమూర్తుల పాత్రని వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల గీతాలాపన అలరించాయి. అనంతరం గ్రామంలోని యువకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ బుల్లెట్ రాజశేఖర్ శరీరంలోకి చొచ్చుకుపోయింది

బుల్లెట్‌ను చూపుతున్న దృశ్యం

బళ్లారి జనవరి 04 ప్రభాతవార్త: జనవరి 01న నగరంలోని గంగావతి ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి ఇంటి సమీపంలో జరిగిన కాల్పుల ఘటనలో మృతుడి మరణానికి కారణమైన బుల్లెట్ ఇది. అల్లర్ల సమ యం లో ఒక ప్రైవేట్ గన్ మ్యాన్ పేల్చిన బుల్లెట్ ఇది. బళ్లారి మెడికల్ కాలేజీలో పోస్ట్ మార్టం సమయంలో రాజశేఖర్ శరీరం నుండి బుల్లెట్ తొలగించబడింది. తొలగించబడిన బుల్లెట్‌ను పరీక్ష కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఇది 12 మి.మీ సింగిల్ బోర్. అది వచ్చిన తుపాకీని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ నిపుణులు పరిశీలిస్తున్నారు. బుల్లెట్ ప్రత్యేకత ఈ 12 మి.మీ సింగిల్ బోర్ బుల్లెట్ ప్రత్యేకత ఏమిటంటే తుపాకీ నుండి కాల్చిన తర్వాత 10 అడుగులు ప్రయాణి ంచినట్లయితే అది వ్యాపిస్తుంది. మునుపటి సంఘటనలో, అది కేవలం 45 అడుగుల దూరంలోనే తగిలి ఒక వ్యక్తి మాత్రమే మరణించాడు. అది మరింత దూరంలో ఉంటే, ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది.

శ్రీకృష్ణదేవరాయ అంతర్ కళాశాలల ఓవరాల్ ఛాంపియన్ ఆర్ట్స్ కళాశాల

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్ పోటీల రెండవ రోజు విజేతల వివరాలు, పురుషుల విభాగము నందు 200 మీటర్ల పరుగు పందెంలో జి.మధు నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ తాడిపత్రి, సి.మహేష్ బాబు ఆర్ట్స్ కాలేజ్, అనంతపూర్, ఎం.పవన్ కుమార్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, 1500 మీటర్ల పరుగుపందెంలో బి.గురు, రవితేజ పివికే డిగ్రీ కాలేజ్, యోగేంద్ర, బి పురు షోత్తం ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, పదివేల మీటర్ల పరుగులో సి.వంశీ, డి.రాజవర్ధన్ ఎస్ఎస్‌బిఎన్, సి.దిలీప్ కుమార్ ఆర్ట్స్ కళాశాల అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సంపాదించారు. డిస్కస్ త్రో లో కే.నవీన్ కుమార్ సప్తగిరి హిందూపూర్, ఎస్ జయరాం నాయక్, ఆర్.అశోక్ నాయక్ ఆర్ట్స్ కాలేజ్, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, ట్రిపుల్ జంప్‌లో శ్రీ వేణు ఎస్కే యూనివర్సిటీ, ఎస్.జయరాం నాయక్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఎం.నంద కిషోర్ ఎస్‌వి డిగ్రీ కళాశాల అనంతపురం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. 4:400 మీటర్స్ రిలేలో ఎస్‌కే యూనివర్సిటీ ప్రథమ స్థానం, ఎస్ఎస్బిఎన్ ద్వితీయ, ఎస్‌కేపి డిగ్రీ కాలేజ్ గుంతకల్ తృతీయ స్థానాలు సాధించారు. మహిళల విభాగము నందు 200 మీటర్ల పరుగు పందెం నందు ఈ భార్గవి ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, వై.హర్షిపాషాను ఎస్కే యూనివర్సిటీ, టీ శారద ఎస్కే యూనివర్సిటీ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు 1500 మీటర్ల పరుగు పందెం నందు సి.రాధా ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఆర్.దీపిక ఎస్‌కేపి డిగ్రీ కాలేజ్ గుంతకల్, ఎం.సౌమ్య ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, పదివేల మీటర్ల పరుగులో బి.రాజ్యలక్ష్మి ఆర్ట్స్ కాలేజ్, అనం తపూర్, ఎన్.ప్రమీ ల జి.స్వప్న ఎస్‌కేపి డిగ్రీ కళాశా ల గుంత కల్, ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు, డిస్కస్‌లో వి.నవ్య శ్రీ, ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, బి.మాలాశ్రీ ఎస్వి డిగ్రీ కళాశాల అనంత పూర్, జి.ఉషశ్రీ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ ప్రథమ దృతీయ తృతీయ స్థానాలు, 4:400 మీట ర్స్ ఎస్ఎస్‌బిఎన్ అనంతపూర్, ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్, ఎస్‌కేపి డిగ్రీ కాలేజ్ గుంతకల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించాయి. శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల గేమ్స్ చాంపియ న్షిప్‌ను 112 పాయింట్లతో ఆర్ట్స్ కళాశాల కైవసం చేసుకుంది. అథ్లెటిక్స్ విభాగములో పురుషుల విభాగములో 54 పాయింట్లు, స్త్రీల విభాగములో 58 పాయిం ట్లతో మొత్తం 112 పాయింట్లు ఛాంపియన్షిప్‌ను ఆర్ట్స్ కళాశాల జట్టు కైవసం చేసుకుంది. ఇదే కాకుండా ఆల్ రౌండ్ ఛాంపియ న్షిప్‌ని 172 పాయింట్లు ఆర్ట్స్ కళాశాల, అనంతపురం కైవసం చేసుకుంది. ఈ బహుమ తులను సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ బి.జెసి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవులు, ఫిజికల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, శత్రుజ్ఞ, నగేష్ నాయక్ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు.

శ్రీకృష్ణదేవరాయ అంతర్ కళాశాలల ఛాంపియన్ ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు

పామిడి వజ్రకరూరు మధ్య బస్సు సర్వీసులను ప్రారంభించాలి

- బస్సు సర్వీసులను ప్రారంభించటంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి
- ఆటోల్లో ప్రయాణం నరకం అంటున్న గ్రామీణులు

పామిడి, జనవరి 04 ప్రభాతవార్త

పామిడి వజ్రకరూరు మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులు లేకపోవటంతో గ్రామీ ణులు ఎలాగోలా గమ్యస్థానాలకు చేరుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఆటోల్లో రాకపోకలు కొనసాగిస్తున్న నేపద్యంలో ప్రజా ప్రతినిధులు చొరవ చూపించి వారి ప్రాణాలను పరిరక్షించటానికి ఆయా ప్రాం తాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించేలా సంబందిత అధికార యం త్రాంగంతో చర్చించాల్సిన అవసరం ఎంతైనావుందన్న అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. గతంలో పామిడి వజ్రకరూరు మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉండేవి అయితే సర్వీసులను ఎందుకు నిలిపివేశారో అంతుపట్టని విధంగా తయారైంది. ఆయాప్రాంతాల మధ్య బస్సు సర్వీసులు ఉన్నట్లైతే పామిడి స్టేషన్, వంకరాజుకాల్వ, నేమళ్ళపల్లి, సోరకాయలపేట, కండ్లపల్లి, ఎద్దుల పల్లి, పాళ్యం, అప్పాజిపేట, కత్రిమల, కోనేపల్లి, పాళ్యంతండా, రామగిరి, ఎగువతండా, దిగువతండా, దిబ్బసానిపల్లి, కట్టకిందపల్లి, బోడిసా నిపల్లి, బోడిసానిపల్లితండా ప్రాంతాల ప్రజలు ఇటు పామిడి అటు వజ్రకరూ రు పట ణాలకు సురక్షిత ప్రయాణాలను కొనసాగించేందకు అవకాశముందని గ్రామీ ణులు తెలియజేస్తున్నారు. ప్రస్తుత నేపద్యంలో బస్సు సర్వీసులు లేకపో వటం పలితంగా ఆయాప్రాం తాల కు రాకపోకలు కొనసాగించేం దకు గత్యంతరం లేక ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆటోల్లో ప్రయాణిం చాల్సిన దుస్థితి నెకొందన్నారు. ఈమద్య కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు అనేకం కాగా పలు వు రు ప్రాణాలను కోల్పోయార న్నది పలువురి వాదన. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతాం అనేక పథకా లను అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రభుత్వం ప్రకటి స్తున్న ప్పటికీ ప్రజల సౌకర్యార్థం కనీసం బస్సు సౌకర్యం కల్పించలేని అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్ష్యం నీరుగారు తోందా.. అన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి రోడ్డు ప్రమాదాల నివా రణకు పటిష్టమైన చర్యలు చేపడుతూనే ప్రజలు సురక్షిత ప్రయాణాల ను కొనసాగిస్తూ గమ్యస్థానాలకు చేరుకునేలా పామిడి వజ్రకరూరు మధ్య బస్సు సర్వీసులను ప్రారంభించి వారి ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

నేడు గ్రామ పంచాయితీల వారీగా ప్రత్యేక గ్రామ సభలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

కమిషనర్ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం స్థానంలో, వికసిత్ భారత్ రోజ్‌ఘర్, అజీవికా మిషన్ (గ్రామీణ) (విబి-జి రామ్ జి) చట్టం-2025ను అనుసరించి పథకానికి సంబంధించి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో 05-01-2026వ తేదిన ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించడం జరిగినది.

గ్రామ సభల ముఖ్య ఉద్దేశ్యం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో, వికసిత్ భారత్-2024, దార్శనికతకు అనుగుణంగా భారత పార్లమెంట్, వికసిత్ భారత రోజ్, అజీవికా మిషన్ (గ్రామీణ) (విబి-జి రామ్ జి) చట్టం, 2025ను ఆమోదించినది.

ఈ చట్టాన్ని ఉపాధి శ్రామికుల ఉపాధి కోసం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలకు ప్రాధాన్యతతోపాటు, సామాజిక, ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ కొత్త చట్టంలో ముఖ్య అంశాలు, చట్టపరమైన హకు ్కల గురించి విస్తృత అవగాహన కల్పించడానికి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్యంపై 05-01-2026న జరిగే ప్రత్యేక గ్రామ సభలలో చర్చించ వలసినదిగా రాష్ట్ర ప్రభుత వ్ం ఆదేశించడమైనది. కావు, అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామ సభలకు ప్రజా ప్రతనిధులు, గ్రామస్తులు, ఎస్‌సి/ఎస్‌టి/బలమీన వర్గాల ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు గ్రామ సభల్లో పాల్గొని ఈ చట్టంపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొని ఈ గ్రామ సభను విజయవంతం చేయవలయునని పత్రికా ముఖంగా కోరడమైంది.

త్రో బాల్ బాయ్స్ విభాగం జాతీయ విజేత గాండ్ల రంజిత్ కుమార్‌కు ఏజిటియు పిఎస్ఎస్ ఘన సన్మానం

అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్తబ్యూరో

ఇటీవల గుజరాత్‌లో జరిగిన త్రో బాల్ బాయ్స్ నేషనల్ పోటీల్లో విజేత అయిన గాండ్ల దూలం రంజిత్ కుమార్‌ను ఆదివారం రాత్రి అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియుపిఎస్ ఎస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు చిగిచెర్ల నాగరాజు మాట్లాడుతూ.. రంజిత్ కుమార్ సాధించిన విజయం అపూర్వమైనదని, భవి ష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, ఉన్నతమైన శిఖరాలన్ని అధిరో హించాలని, తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడు తూ.. స్పోర్ట్స్ రంగంలో జాతీయస్థాయిలో రాణించడం ఎంతో హర్షనీయ మన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా సెక్రెటరీ కెపి కుమార్ మాట్లాడుతూ, గాండ్ల కులస్తులు ఐఏఎస్ ఐపీఎస్ లతోపాటు గ్రూప్ 1 గ్రూప్ 2 పోస్టులు, ఇతర అనేక రంగాల్లో రాణిస్తున్నారని, అయితే భారతదేశ స్థాయిలో స్పోర్ట్స్ విభాగంలో అత్యంత స్వల్పంగా ఉన్నారని, అలాంటి ఈ రంగంలో అనంతపురం జిల్లా నుంచి గాండ్ల రంజిత్ కుమార్ విజయం సాధించడం కులస్తులందరికీ గర్వకారణం అన్నారు. ఎందరికో కానున్న రోజు ల్లో స్ఫూర్తిదా యకంగా రంజిత్ కుమార్ నిలవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యా కమిటీ కన్వీనర్ లెక్చరర్ పార్నపల్లి రవికుమార్, మహిళా విభాగం రాష్ట్ర కార్య దర్శి కే.విజయలక్ష్మి తదితరులు రంజిత్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. రంజిత్ కుమార్ ఉన్నత శిఖరాల అధిరో హించాలని ఆశీర్వదిం చా రు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యా య పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. నరసిం హు డు, కార్యవర్గ సభ్యుడు ముత్యా ల ఆదినారాయణ, అనం తపురం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముకుందాపురం గంగాధర్, కోశాధికారి లక్ష్మీ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి పార్నపల్లి రామాంజనేయులు, యువ జన సంఘం జిల్లా కన్వీనర్ పసల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

డిఎస్సీ-2000 సంవత్సరం ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక

అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త

డిఎస్సీ-2000 ద్వారా ఎంపికై అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వివిధ క్యాడర్ల ఉపాధ్యాయులు తమ సేవా ప్రయా ణంలో 25 సంత్సరాలను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భ ంగా రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 74 మంది ఉపాధ్యాయులు పాల్గొని ఆనందలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదు.. తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే మహోన్నత సేవ అని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల కాలం లో ఎదురైన సవాళ్లు, సాధించిన విజయాలు, విద్యారంగ అభివృద్ధిలో పోషిం చిన పాత్రలను స్మరించుకోవడంతో పాటు, భవిష్యత్తులో కూడా అదే అంకిత భావం, నిబద్ధతతో సేవలందించాలని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల కోసం ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి పా ల్గొన్న ఉపాధ్యాయునికి ఒక మొక్కను బహు కరించి, పచ్చ దనం-హరితహారం కార్యక్ర మాన్ని ప్రోత్సహించారు. పాఠశా ల ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సం రక్షణకు ఏకమయ్యారు. తరువాత పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను మరియు జిల్లా ఉప విద్యాధికారి శ్రీనివాస రావు గారిని ఘనంగా సన్మానించి, వారి అనిత్యసేవలను కృతజ్ఞతతో స్మరించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల మధ్య ఆత్మీ యతను, సేవా స్ఫూర్తిని, ఐక్యతను మరింతగా బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.

డిఎస్సీ-2000 సంవత్సరం ఉపాధ్యాయులు

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 04 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవ చ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీల ను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంది ంచిన స్పిప్పును తీసుకురావా లని సూచించారు. సమస్య పరిష్కార మైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకో వాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నా మన్నా రు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకు రావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్

నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్ర మం ద్వారా అనంతపురం ,శ్రీ సత్య సాయి జిల్లా, తిరుపతి, చిత్తూరు, నెల్లూ రు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియో గదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియో గదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

సిఎండి శివశంకర్

ఏడు నెలలుగా డైట్ బిల్లులు లేవ్...!

(మొదటి పేజీ తరువాయి) పెండింగ్ లేవని, ఆర్బిఐ లో పెండింగ్ ఉన్నాయని చెబుతూ చేతులు వెత్తేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ 55, ఎస్టీ 5, బీసీ 56 హాస్టల్స్ ఉన్నాయి. అందులో మూడవ తరగతి నుండి డిగ్రీ ఆపై చదువులను వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. అయితే ప్రతినెల డైట్ చార్జెస్ బిల్లులను సక్రమంగా మంజూరు చేయవలసిన బాధ్యత ఉన్నతాధికారులది. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరం 202526 ప్రారంభం అయినప్పటినుండి డిసెంబర్ వరకు బీసీ కళాశాల హాస్టల్ కు డైట్ చార్జెస్ చెల్లించలేదు. అదేవిధంగా కొత్తగా ఉరవకొండ డివిజన్ ను ఏర్పాటుచేసి పలు హాస్టల్స్ ను కలపడం జరిగింది. ఆ కొత్త డివిజన్ పరిధిలో ఉన్న హాస్టల్స్ కు కూడా డైట్ చార్జెస్ చెల్లించలేదు. అంతేకాకుండా బీసీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ కు అక్టోబర్, నవంబర్ ,డిసెంబర్ మూడు నెలలు డైట్ చార్జెస్ చెల్లించలేదు. అంతేకాకుండా ఎస్టీ హాస్టల్స్ కు కూడా నవంబర్, డిసెంబర్ రెండు నెలలు డైట్ చార్జెస్ పెండింగ్ ఉన్నాయి. ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ కు రెండు,మూడు నెలలు మాత్రమే డైట్ చార్జెస్ పెండింగ్. బీసీ కాలేజ్ హాస్టల్స్, ఉరవకొండ కొత్త డివిజన్ పరిధిలోని అన్ని బీసీ హాస్టల్స్ కు ఏడు నెలలుగా డైట్ చార్జెస్ పెండింగ్ ఉండటం గమనార్హం. దీంతో హాస్టల్స్ నిర్వహణ కోసం కొందరు వార్డెన్లు తమ జీతం డబ్బులను ఖర్చు చేస్తున్నారు. మరికొందరు వార్డెన్ లు అప్పులు చేస్తున్నారు. ఈ విష యం సంబంధిత సంక్షేమ శాఖ జిల్లా అధికారులకు తెలిసినప్పటికీ పట్టిం చుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు ఎప్పుడు వస్తాయని అడిగితే. తమ పరిధిలో బిల్లులు పెండింగ్ లేవని, ఆర్బిఐ లో పెండింగ్ ఉన్నాయని చెబుతున్నారని పలువురు వార్డెన్లు చెబుతున్నారు. మరో నాలుగు నెలల్లో విద్యా సంవత్సరం ముగియనుంది. కనీసం ఇప్పటికైనా పెండింగ్ డైట్ చార్జెస్ ను వెంటనే చెల్లించడానికి ఉన్నతాధికా రులు చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధి కారులు ఏ విధం

18నెలల్లో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం చేశాం

- ఇది సీఎం చంద్రబాబుకి పేదల ఆరోగ్యంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత - 3మండలాల్లో 37మందికి రూ.32లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామగిరి, జనవరి 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్య మంత్రి సహాయనిది, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50 కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామ గిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు, 32లక్షల రూపాయల విలు వైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 2 ఎల్ఓసీ పత్రాలను అంద జేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబా బుకు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కష్ట సమయంలో ప్రైవేటు ఆసు పత్రు ల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అంది స్తున్నార న్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 59 4 మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70 కోట్ల రూపా

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకున్న బాధితులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

యల చెక్కులు అందజేశా మన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30 లక్షలు, ప్ర మాద బీమా ద్వారా మరో 9మం దికి రూ.42 లక్షల సా యం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శన మన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున వైద్యానికి సాయం చేసిన పరిస్థితి లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

చట్టాన్ని ధిక్కరించి ప్రశాంతతకు భంగం కలిగిస్తే..! పరిస్థితి తీవ్రంగా ఉంటుంది

వైకాపా నేతలకు ఎమ్మెల్యే కాలవ ఘాటు హెచ్చరిక

రాయదుర్గం జనవరి 4 ప్రభాతవార్త

చట్టాన్ని ధిక్కరించి ప్రశాంతతకు ఎవరు భంగం కలిగించిన నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని వైసీపీ నేతలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రంగా హెచ్చరించారు. బొమ్మనహాళ్ మండల ఎంపీపీ ఎన్నిక విషయంలో తనపై వైసిపి మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవింద్ రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తిప్పి కొట్టారు. రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఆయన మీడియా వారితో మాట్లాడుతూ...బొమ్మనహాళ్ మండల ఎంపీపీ రాజీనామా చేయడం వల్ల కొత్త ఎంపీపీ ఎన్నిక అనివార్యమైందన్నారు. ఎమ్మెల్యేగా సమావేశంలో పాలొ నే అవకాశం తనుకు ఉన్నా బొమ్మనహాళ్ మండలానికి వెళ్లలేదనీ వివరిం చారు. ఐతే మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి తనతో పాటు కనేకల్లు మండ లానికి చెందిన గరుడచేడు రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి తదితర 50మం దిని వెంటేసుకువెళ్లి అధికారులను బెదిరించారన్నారు. వైసిపి వారు గొడవ చేస్తున్నారని తెలిసిన కొందరు స్థానిక టిడిపి వారు అక్కడికి వెళ్లారన్నారు. వారిని కూడా వైకాపా వారు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఆరు నెలల్లో ముగియనున్న ఎంపీపీ గడువు విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. అలాగే ఇదివరలో జరిగిన కనేకల్లు ఎంపీపీ విషయంలోనూ తాను కల్పించు కోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టపడుతున్నానన్నారు. ప్రభుత్వం నుంచి వివిధ మార్గాల్లో నిధులు సమకూ ర్చుకొనే ప్రయత్నంలో దృష్టి పెట్టానన్నారు. తనపై అపారమై న నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంటే అనవసర విషయాల్లో తనను తప్పు పట్టడం ఎంతవ రకు సమంజ సమని ప్రశ్నిం చారు. మీకు నిజ ంగా ఏదైనా అన్యాయం జరిగి ఉంటే సంబం ధిత పోలీసు అధికారులకు తగిన వివరాలతో ఫిర్యాదు చేయవ చ్చన్నారు. చట్టబద్ధంగా వారు అవసరమైన చర్యలు తీసుకుం టారన్నారు. అంతే తప్ప..! అనవసరమైన విషయాలలో తనను బాధ్యుడిని చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేయడం విరమించుకో వాలన్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వమని, చట్టప్రకారం వ్యవహరి చిన వారిని గౌరవిస్తామన్నారు. అలా కాకుండా చట్టాన్ని ధిక్కరించే ప్రయ త్నం చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఎంపీపీ ఎన్నికల్లో ఎవరైనా తోకజా డిస్తే మాత్రం నిర్దాక్షణం గా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే కాలవ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్ట ణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్లు బుళ్లారి జ్యోతి, కురుబ ప్రశాంతి, బండి భారతి, ్నటకశాల హనుమంతు, బుదురు తిప్పేస్వమి,ఎల్లప్ప, ఆటో వెంకటేశులు, పోరాళ్ల ధనర్జున, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

బయటపడ్డ చంద్రబాబు రేవంత్‌రెడ్డిల రహస్య బంధం

- స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్న చంద్రబాబు - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల నిలిపివేతకు చంద్రబాబు నాయుడు అంగీకరించాడని తనవల్లే పనులు ఆగిపోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ వేదికగా మాట్లాడిన మాటల వల్ల చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిల మధ్య ఉన్న రహస్య బందాన్ని బట్టబయలు చేసిం దని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల కు అధికారికంగా కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి అనువుగా వైఎస్ జగన్ హయాంలో ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగే షన్ పథకాన్ని ఆపు చేయించామని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సీఎం చంద్రబాబునాయుడు చేతకాని తనానికి నిదర్శనమని ఆయన మండి పడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు నాయుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెడుతున్నారని ఆయన మండి పడ్డారు. ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు ద్వారా కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి రూ.3,850 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించార న్నా రు. అయితే ఈ ప్రాజెక్టు పేరు చెబితే వైఎస్ జగన్ గుర్తుకు వస్తారన్న సంకుచిత ఆలోచన తో చంద్రబాబు నాయుడు వ్య వహరిస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఈ ప్రాజెక్టు ఆగిపోవడం వల్ల రాయలసీమకు సాగు, తా గునీరు అందని పరిస్థితి ఏర్ప డు తుందన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా కొనసాగే అర్హతను కోల్పో యాడని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రాజెక్టును కొనసాగించే దిశగా చంద్రబాబునాయుడు చిత్తశుద్ధి ఉంటే పనులను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి నరేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

రెండున్నర దశాబ్దాలు గడిచినా నేటికీ అనంత సేవలు చిరస్మరణీయం

- నేటితరం నేతలకు స్ఫూర్తి ప్రదాత అనంత వెంకటరెడ్డి - నేడు అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి

దివంగతనేత అనంత వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

అనంత వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

తండ్రి అనంత వెంకటరెడ్డితో అనంత వెంకటరామిరెడ్డి (ఫైల్‌ఫోటో)

నాటి తరం నేతలతో అనంత వెంకటరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త

.ప్రజల మధ్య భౌతికంగా రెండున్నర దశాబ్దాలుగా అనంత వెంకటరెడ్డి లేకున్నప్పటికీచేసిన సేవలు నేటికీ చిరస్మరణీయంగా ప్రజల మదిలో నిలిచి ఉన్నాయి. మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి సోమవారం జరగనుంది. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ విలువలు విశ్వసనీయతలు తన రాజకీయ జీవితంలో చివరి వరకు కొనసాగించి దివంగత నేత అనంత వెంకటరెడ్డి నేటి తరం నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. జిల్లా రాజకీయాలలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సేవలు అందించిన ఏకైక నాయకుడు అనంత వెంకటరెడ్డి మాత్రమే కావడం విశేషం. అనంతపురం జిల్లా రాజకీయాలలో, జిల్లా అభివృద్ధిలో, సాగునీటి సాధనలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి స్థానం చిరస్మరణీయంగా నిలుస్తోంది. అనంత వెంకటరెడ్డి 1921 జులై 1న అనంతపురం జిల్లాలో జన్మించారు. గుంటూరులోని సింధూకళాశాలలో బిఎ చదివి, కర్ణాటక రాష్ట్రంలోని బల్గాంలో న్యాయ విద్య అభ్యసించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధునిగా సేవలు అందించారు. అనంతరం అనంతపురం నగరంలో న్యాయ వృత్తిని ప్రారంభించి 35 సంవత్సరాల పాటు న్యాయవాదిగా సేవలు అందించి పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో సైతం రాణించి అనేక పథకాలు సాధించారు. భారతజాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సైతం పనిచేశారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యే, ఎంపిగా సైతం ఎన్నికై చట్ట సభల్లో అనంత గొంతుకలు వినిపించారు. పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సమయంలో తొలిసారిగా అనంతపురం జల్లా కరువుపై పార్లమెంట్‌లో గళం విప్పి కరువు నివారణ చర్యల ఆవస్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అనంత వెంకట రెడ్డి కృషి ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 జిల్లాల్లో దుర్భిక్షప్రాం తం అభివృద్ధి పథకం ఎడారి అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అదే విధంగా కరువు నివారణ శాశ్వత పరిష్కారం కోసం అధ్యా యనం చేసేందుకు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలోని పాత్రికేయులను రాజస్థాన్‌లోని జై సల్మేర్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అంతేకాకుండా తాగునీటి ప్రాజెక్టుల సాధనతోనే అనంతపురం జిల్లా కరువు నివారణ సాధ్యం అవుతుందని భావించి సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పోరాటం చేసిన తొలి తరం నేతగా అనంత వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కృష్ణాజలాలను అందించే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సులజ స్రవంతి పథకంగా నామకరణం చేశారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసునిగానే కాకుండా తండ్రి విలువలను కూడా వారసత్వంగా తీసుకుంటూ తనయులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ పలు పర్యయాలు పార్లమెంట్ సభ్యునిగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా పనిచేసి తండ్రిలా జిల్లా అభివృద్ధిలోతనదైన ముద్ర వేసుకున్నారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రోటరీ పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఆయన తనయులైన అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అనంత కుటుంబీకులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరు కానుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లను వారు చేపడుతున్నారు.

నరిగమ్మ దేవాలయం అక్రమ తొలగింపును ఆపాలి - బిజెపి నేతల డిమాండ్

అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త

అనంతపురం నగర సమీపంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న నరిగమ్మ దేవాలయాన్ని అక్రమంగా తొలగించే పనులను ఆపాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు రత్నమయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డిలు విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం రోడ్డులో ఎన్నో సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న సరిగమ్మ దేవాలయాన్ని రోడ్డు విస్తరణ పేరిట తొలగించడాన్ని సమంజసం కాదన్నారు. అభివృద్ధి పనులకు తాము అడ్డంకి కాదని, అయితే దేవాలయం నిర్మాణానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించి దేవాలయాన్ని నిర్మిం చుకునే వరకు పనులు ఆపాలని తాము చెప్పినప్పటికీ రెవెన్యూ అధి కారులు ఏక పక్షంగా దేవా లయాన్ని తొలగించే పనులను చేపట్టడం సరైంది కాదన్నారు. కేవలం హిందూ దేవాలయం మీదే కక్ష పూరితంగా వ్యవహ రిస్తున్నారని వారు మండి పడ్డారు. అక్రమంగా దేవాలయం తొలగింపుపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. సమా వేశంలో ఆ పార్టీ నేతలు నాగరాజు, సోమయ్య, మహ్మద్ రఫి, మారుతి, గోవింద ప్రసాద్, విశ్వ నాథ్‌రెడ్డి, కాటమయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిజెపి నేతలు

ప్రజాసమస్యలను ప్రతిబింబించాలి

తాడిపత్రి, జనవరి 4, ప్రభాతవార్త ః

ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా వార్తలను ప్రచురిస్తూ 'వార్త' దినపత్రిక మరింతగా ప్రజామన్ననలు పొందాలని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. తాడిపత్రిలోని ఆయన స్వగృహంలో శనివారం ఆయన 'వార్త' దినపత్రికకు చెందిన 2026 సంవత్సరపు కాలమానిని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి పరిష్కారానికి కృషి చేస్తున్న 'వార్త' దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాభిప్రాయాలకు ప్రతి రూపంగా వార్తా పత్రికలు నిలవాలని, నిజాలను నిక్కచ్చిగా, నిజాయితీ గా ప్రచురిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నందునే ప్రసార సాధనాలకు సమాజం లో ఇంకా గౌరవం దక్కుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఆయన అనుచరులు తిరుపతి, శ్రీధర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'వార్త' దినపత్రిక కాలమానిని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అక్రమ రవాణా వాహనాల జప్తు - తెలుగు తమ్ముళ్ల మధ్య రేకెత్తిన వివాదం

యాడికి(తాడిపత్రి),జనవరి 4,ప్రభాతవార్త ః

ప్రభుత్వ అనుమతులు లేకుండా అ క్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న వాహనాలను శనివారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాడికి-వేములపాడు రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఓ పరిశ్రమకు శనివారం రాత్రి రెండు జేసీబీలతో నాలుగు ట్రాక్టర్లతో గ్రావెల్ తరలిస్తున్నట్లు సీఐ శ్రీనివాసు లకు సమాచారం రావడంతో వాటిని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. తెలుగు తమ్ముళ్ల మధ్య నెలకొన్న వివాదమే ఈ వాహనాల జప్తుకు కారణమని తెలు స్తోంది. ఆ పరిశ్రమకు తాను నిర్ణయించిన ధరకు తానే గ్రావెల్ సరఫరా చేయాలని, వేరొకరు సరఫరా చేసేందుకు ససేమిరా అంటూ అధికార పార్టీకి చెందిన ప్రధాన అనుచరుడు చక్రం తిప్పినట్లు చర్చ నడుస్తోం ది. దీనికి రెవెన్యూ అధికారులు కూడా వంతపాడటంతో సొంత పార్టీకి చెందిన అనుచరులని కూడా చూడకుండా వారి వాహనాలనే జప్తుచేసే పరిస్థి తి నెలకొందనే వాదనలు వినిపిస్తున్నాయి. వైసీపీ సానుభూతి పరుడికి చెం దిన పరిశ్రమకు, మరో వైసీపీ సానుభూతి పరుడి జేసీబీని కూడా ఇందులో వినియోగించడంతోనే ఈ తతంగమంతా నడిచిందనే చర్చ సర్వత్రా నడుస్తో ంది. ఏది ఏమైనా ఈ వాహనాల జప్తు ప్రక్రియ మండల వ్యాప్తంగా చర్చనీ యాంశంగా మారింది. స్వాధీనం చేసుకున్న వాహనాల విషయంలో తదుపరి చర్యలకు రెవెన్యూ అధికారులకు నివేదించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా వాహనాలు

ఘనంగా ఎమ్ఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం

యాడికి(తాడిపత్రి), జనవరి 4, ప్రభాతవార్త ః

మందకృష్ణ మాదిగ స్థాపించిన మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్‌పీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాదిగ హక్కుల కోసం, రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమ కార్యాచరణ ఏ స్థాయిలో విజయవంతమైందో అందరికీ తెలిసిన విషయమేనని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు, సూరి, శ్రీరాములు తదితరులు పేర్కొన్నారు. మా దిగల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి ఎమ్ఎస్‌పీ, ఎమ్మా ర్పీఎస్‌లు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటాయని ఎమ్మార్పీఎస్ నాయ కులు బాలు, ఎమ్ఎస్‌పీ గుర్రప్ప, శ్రీనివాసులు, రామాంజి, కుళ్లాయప్ప, మురళి తదితరులు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కేకును కత్తిరించి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు.

ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ఎమ్ఎస్‌పీ నాయ కులు

వేడి నీటి కోసం గ్యాస్ గీజర్ ఎక్కువ సేపు వాడితే పేలుతున్న సిలిండర్లు

- ఇళ్లల్లో బాంబుల్లానమారుతున్న గ్యాస్ సిలిండర్లు - తాడిపత్రిలో గ్యాస్ గీజర్ పేలి 8 మందికి తీవ్రగాయాలు

తాడిపత్రిఅర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

ఇళ్లల్లో వేడి నీటి కోసం గ్యాస్ గీజర్ ఎక్కువ గంటలు వేసి వుంచితే సిలిండర్లు బాంబుల్లా పేలుతున్నాయి. చలికాలంలో ఎక్కువ మంది వేడి నీటి కోసం గ్యాస్ గీజర్లను ఉపయోగిస్తుంటారు. ఎక్కువ సమయం గీజర్ ఆన్ చేసి వుంచితే సిలిండర్లు పేలే అవకాశాలు మెండుగా వున్నాయి. ఇంటిలో వేడి నీటి కోసం ఆన్‌చేసిన గ్యాస్ గీజర్‌కు అమర్చించిన సిలిండర్ పేలి 8 మందికి తీవ్రగాయాలై ఇంటిలో వున్న దాదాపు 10 లక్షల రూపాయల విలువైన సా మాగ్రి కాలిపోయిన సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని చేనేతకాలనీలో చోటు చేసుకుంది. చేనేతకాలనీలో జనార్ధన్ అనే వ్యక్తి వేడినీటిని కాచుకునేందుకు గ్యాస్ గీజర్ అమర్చించిన సిలిండర్ ఆన్ చేయగా ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి సిలిండర్ బాంబులా పేలి మంటలు వేగం గా వ్యాపించాయి. దీంతో ఇంటిలో ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. ఇం టిలో వున్న నలుగురితో పాటు కాపాడడానికి వచ్చిన మరో నలుగురు తీవ్ర ంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గ మనించిన స్థానికులు పోలీసు లు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడ ంతో హుటాహుటిన వారు సంఘట నా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చి మంటల్లో చిక్కుకున్న జనార్ధన్‌తో పాటు మరో 7 మందిని బయటకు తీసుకొచ్చి అం బులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. మంటల్లో గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుండడంతో అనంతపురం తరలించి చికిత్స చేయిసు న్నారు. చలికాలంలో గ్యాస్ గీజర్ ఉపయోగించేవారు నీరు పట్టుకునేటప్పు డు మాత్రమే సిలిండర్ ఆన్ చేసుకుని స్నానం ముగిసిన వెంటనే ఆఫ్ చేస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు వుండవని నిపుణులు చెబుతున్నారు.

గ్యాస్ సిలిండర్ పేలిన ఇల్లు

అబాకస్‌లో వాగ్దేవి విద్యార్థుల విశేష ప్రతిభ

యాడికి(తాడిపత్రి), జనవరి 4, ప్రభాతవార్త ః

జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో వాగ్దేవి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ శివప్రసా ద్‌రెడ్డి శనివారం తెలిపారు. జిల్లాలోని ధర్మవరంలో జరిగిన జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథమ్యాటిక్స్ పోటీల్లో వాగ్దేవి పాఠశాల విద్యార్థు లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించా రు. ఏడుగురు ప్రథమ స్థానంలోనూ, అయిదుగురు ద్వితీయ స్థానంలోనూ నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం తమ పాఠశాలకే గాక మండలానికే గర్వకారణమని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి ప్రథ మ బహుమతులను గెలుచుకున్న వారిలో అవంతిక, గంగభవిష్య, నందిత, గిరిజ, మనోజ్ఞ, నరేష్, అక్షిత ఉండగా, ద్వితీయ బహుమతిని గెలిచిన వారి లో వినియ, హిమశ్రీ, నంది ని, గౌతమ్, హాసిని ఉన్నట్లు ఆయన వివరిం చారు. ఈ విద్యార్థులు విశేష ప్రతిభను చాటడానికి కృషి చేసిన తమ పాఠ శాల ఉపాధ్యాయులు రాధను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లలు రాష్ట్ర స్థాయిలో కూ డా విజేత లుగా నిలవాలని ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

అబాకస్‌లో ప్రతిభను చాటిన విద్యార్థుల తో కరస్పాండెంట్ శివ ప్రసాద్‌రెడ్డి

మీరు రప్పా రప్పా.. మేము అభివృద్ధిలో రెప రెప

(మొదటి పేజీ తరువాయి) తనని 23వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో ఎప్పటి నుంచే పెండింగ్ లో ఉన్న ఇమామ్ లు, మోజన్లకు గౌరవ వేతనాలు అందించామన్నారు. విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారన్నారు. అనంతపురంలో కబరస్తాన్ తో పాటు జామీయా మసీదు కోసం కోటి రూపాయలు నిధులతో పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో అన్ని మసీదుల్లోనూ మరమ్మ తులు, మోళిక వసతులు కల్పించామన్నారు. ప్రస్తుతం తమపై నమ్మకంతో ఇంత మైనార్టీలు పార్టీలో చేరారని.. వారికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డిని 11సీట్లకు పరిమితం చేసినా ఇంకా వారికి బుద్ధి రాలేదని.. అందుకే ఆయన జన్మదినం రోజు రప్పా రప్పా అంటూ బ్యానర్లు కట్టడం, పొట్టేళ్లను నరికి రక్తంతో వాటికి రక్తాభిషేకం చేసి భయానక పరి స్థితులు సృష్టిస్తున్నారన్నారు. ఇంకా వారు అధికారంలో ఉన్నామనే విధంగా కలలుకంటున్నారన్నారు. వారు ఎంత రెచ్చగొట్టినా ముఖ్యమంత్రి చంద్రబాబు మాటకు కట్టుబడి సంయనం పాటిస్తున్నామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల తరహాలో డిపాజిట్లు కూడా రాకుండా వైసీపీని ఓడించి 50డివిజన్లు, 4పంచాయతీల్లో గెలుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

**రానున్న స్థానిక సంస్థల్లో మా విజయానికి ఇద